## ॥ " సుందరకాండ పఠనం " – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 20.01.2021 ॥

**01.** పల్లవి : వేదములే నీ నివాసమట విమల నారసింహా ।
నాదప్రియా సకల లోకపతి నమో నమో నరసింహా ॥ ॥ వేదములే ॥

**02.** చరణం : ఘోరపాతక నిరుహరణ కుటిల దైత్యదమన ।
నారాయణ రమాధినాయక నగధర నరసింహా ।
నీ రూపము ఇంత అంతయని నిజము తెలియరాదు ।
ఈ రీతి త్రివిక్రమాకృతి నేచితి నరసింహ ॥ ॥ వేదములే ॥

**03.** చరణం : గోవింద గుణగుణరహిత కోటి సూర్య తేజ ।
శ్రీవల్లభ పురాణపురుష శిఖనఖ నరసింహ ।
దేవా మిము బ్రహ్మాదులకును తెలియనలవికాదు ।
భావించగ ప్రహ్లాదు నెదుట పరగితి నరసింహ ॥ ॥ వేదములే ॥

**04.** చరణం : దాసపరికర సులభ తపన చంద్రనేత్ర ।
వాసవ సురముఖ మునిసేవిత వందిత నరసింహ ।
భాసురముగ శ్రీ వేంకటగిరిని పాయనిదైవమ వటుగాన ।
ఓసరకిపుడు ఏగితివిట్ల అహోబల నరసింహ ॥ ॥ వేదములే ॥

- - -